నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 03 | గురువారం, 04 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం... 20మంది మృతి

**ఢిల్లీ: వాస్తవ తెలంగాణ** ఢిల్లీలో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మాలవీయ నగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో మంటలు చెలరేగిన ఘటనలో 20 మంది మృతి చెందారు. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నారు. మరికొంతమంది చిక్కుకొని ఉంటారని సమాచారం. పోలీసులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం.. ఢిల్లీ, మాల్వియ నగర్‌లోని లెమన్ గ్రీన్ అనే రెస్టారెంట్‌లో ఉదయం 9.45 గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. రెస్టారెంట్ బేస్‌మెంట్‌లో మొదలైన మంటలు తర్వాత పై అంతస్తుల వరకు వ్యాపించాయి. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు ఘటనా స్తలానికి చేరుకున్నాయి. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది కలిసి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సిబ్బంది శ్రమించి 11 మందిని రక్షించారు. 37 మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఘటనకు గల కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.




## పండు మాస్టర్‌కు రోడ్డు ప్రమాదం.. తీవ్ర గాయాలు




**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** తెలుగు టీవీ పరిశ్రమలో తనకంటూ మంచి పేరును సంపాదించుకున్న డాన్స్ మాస్టర్ పండు కారు ఉహించని ప్రమాదానికి గురైంది. విశాఖపట్నం జిల్లాలో అర్ధరాత్రి వేళ ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పండు తీవ్రంగా గాయపడ్డారు. ఆనందపురం మండలం లోడగల వారి పాలెం జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. హైవేపై అప్పటికే ఆగి ఉన్న రెండు వాహనాలను, అత్యంత వేగంగా వచ్చిన ఒక బొలెరో కోళ్ల వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో డాన్స్ మాస్టర్ పండుకు సంబంధించిన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతో పాటు వాహనంలో ఉన్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్టు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి వేళ డ్రైవర్ నిద్రమత్తు, అలాగే వాహనం అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద తీవ్రతను పరిశీలించి, ప్రమాదానికి గురైన మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## తెలంగాణను కాపాడుకునేందుకు పోరాడాలి : కేటీఆర్



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళి అర్పించారు. పలువురు తెలంగాణ కళాకారులకు సన్మానం చేశారు. కేసీఆర్‌పై, తెలంగాణపై రూపొందించిన పలు పాటలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అబద్ధాలు, విష ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### జాతీయ జెండా ఎగురేసిన మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సేవాదళ్ చైర్మెన్ జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు అంజన్ కుమార్ యాదవ్, గీతారెడ్డి, ఎంపీ అనిల్ యాదవ్, విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు కార్పొరేషన్ల చైర్మెన్లు ఫాయిామ్ ఖురేషి, శివసేనా రెడ్డి, నర్సింహారెడ్డి, కోదండ రెడ్డి, జాంగా రాఘవరెడ్డి, అన్వేష్ రెడ్డి, అమిత్, చరణ్ యాదవ్, అజ్మత్, కొత్వాల్, దీపక్ జాన్, కల్వ సుజాత, మెట్టు సాయి కుమార్, వెంకట రమణ, అజయ్, డీసీసీ అధ్యక్షులు రోహిత్, ఫిరోజ్ ఖాన్ నాయకులు పాల్గొన్నారు..



# ప్రపంచానికే గేట్‌వే

- ★తెలంగాణ రైజింగ్ సారధులు రైతులు, రైతు కూలీలే
- ★2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీనే లక్ష్యం
- ★గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీ
- ★ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు :సీఎం ఏ రేవంత్‌రెడ్డిఘనంగా తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు
- ★జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- ★18 మంది పోలీసులకు ప్రతిభా పురస్కారాలు



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** తెలంగాణ రైజింగ్-2047కు సారధులు రైతులు, రైతు కూలీలేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ సంకల్పం, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. 18 మంది పోలీసులకు, వారి కుటుంబాలకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ అమరులను స్మరించుకు న్నారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు. నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు.

**సాగునీటి రంగానికి ప్రాధాన్యత**

ప్రాణహిత -- చేవేళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నామనీ, తుమ్మిడిహట్టి బ్యారేజీ కోసం మహారాష్ట్ర సీఎంకు పలు లేఖలు రాశామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు మొదలుపెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వాటా కోసం లౌక్యంతో కొట్లాడతామన్నారు.

**ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు**

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలుగా మారాయని సీఎం అన్నారు. ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు వాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారనీ, ఆ డబ్బులు ఆ కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం దోహదపడ్డాయని తెలిపారు. (మిగతా 2లో..)

# ఖరీఫ్ ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి




**వాస్తవ తెలంగాణ** ఖరీఫ్ సీజన్ ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామనీ, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి.గోపి హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్ లో ఎరువుల డీలర్ల సంఘం ప్రతినిధులు, హోల్‌సేల్ డీలర్లు, ఎరువుల తయారీ సంస్థల ప్రతినిధులతో ఎరువుల సరఫరా, నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల విక్రయాల సందర్భంగా పురుగుమందులు, సూక్ష్మపోషకాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను బలవంతంగా కొనుగోలు చేయించే లింకింగ్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు. రైతులు కోరిన ఎరువులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలనీ, ఈ విషయంలో ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. జిల్లా స్థాయిలో తనిఖీలు ముమ్మరం చేసి రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. సమావేశంలో సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు రాహుల్‌రాజ్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఎరువుల తయారీ సంస్థల ప్రతినిధులు, డీలర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు..

# వృత్తిదారుల జీవనోపాధిని మెరుగు పరిచేలా ప్రభుత్వ విధానం ఉండాలి :చెరుపల్లి సీతారాములు

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** వృత్తిదారుల జీవనోపాధిని మెరుగు పరిచేలా ప్రభుత్వ విధానం ఉండాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ అధ్యక్షతన సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ మారుతున్న కాలానికనుగుణంగా నేటి పరిస్థితులను అన్వయిస్తూ కళారూపాలను ప్రదర్శించాలని సూచించారు. సమాజ పురోగమనానికి కళలు ఉపయోగపడాలన్నారు. జానపదానికి ఎంతో ప్రజాదరణ ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఒగ్గు జానపద కళాకారులు, దుబ్బుల కొలుపు, బ్యాండ్ వాయిద్య, మహిళల బతుకమ్మ, కోలాటం తదితర కళారూపాలు అలరించాయి. తాటి ముంజలు, ప్రకృతి పానీయం కల్లు తో వచ్చిన అశోక్ గౌడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా జానపద పాటలు, డాన్స్ లు వేశారు. కార్యక్రమంలో వివిధ వృత్తి సంఘాల నాయకులు పి.ఆశయ్య, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవిందర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జనగరి దుర్గయ్య, కొప్పు పద్మ, వి. వెంకట నరసయ్య, బోయిరి శ్రీకాంత్, ఇడగొట్టి సాయిలు. ఎదునూరి మదార్, గోరింకల నరసింహ, గంజి మురళి, చెన్నారం మల్లేశం, రాళ్ల బండి కుమారస్వామి, అమీర్పేట మల్లేశం, శేఖర్, గుమ్మడి రాజు నాగరాజు, మారగాని అశోక్ గౌడ్, అబ్బగాని బిక్షం, సురుగు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రపంచానికే గేట్‌వే

42.90 లక్షల కుటుంబాలకు రూ.500 రూపాయలకే సిలిండర్లు, 53.09 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 3 కోట్ల 38 వేల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.

**టార్గెట్ 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు**

రూ.22, 500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామనీ, కేవలం 13 నెలల కాలంలోనే లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 17 నాటికి రెండు లక్షల ఇండ్లు పూర్తిచేస్తామని హామీనిచ్చారు. గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు రాష్ట్రంలోని నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ చట్టం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. 73 రంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను నోటిఫై చేశామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో కె.కేశవరావు, కోదండరాం నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీ వేశామనీ, నివేదిక రాగానే వారందరినీ సముచిత రీతిలో సత్కరించి వారికి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే కేంద్ర చేపడుతున్న జన గణనకు రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు.

**ఉద్యోగులకు రూ. కోటి బీమా పథకం**

తమ ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు వేస్తున్నదని సీఎం గర్వంగా చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల కోసం ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ఉద్యోగులకు కోటి రూపాయలతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు స్వీకరించకుండా వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం, పర్యవేక్షణకు చట్టం తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులను అందులో చేర్చామని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం విషయంలో పట్టుదలగా ఉన్నామన్నారు. గద్దరన్న పేరుతో సినీ అవార్డులు ఇస్తున్నామని సీఎం చెప్పారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకఅనీ, అన్నీ మతాలు, కులాలు తెలంగాణ తల్లి ఒడిలో బిడ్డలేనని స్పష్టం చేశారు.

**క్యూర్-ప్యూర్-రేర్ మోడల్**

"తెలంగాణ రైజింగ్ -- 2047" విజన్ డాక్యుమెంట్లో క్యూర్-ప్యూర్-రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి అభివృద్ధిలో మూడంచెల వ్యూహాన్ని అనుసరిస్తున్నామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడి వాటిని పునరుద్ధరించే బాధ్యతను హైడ్రాకు అప్పగించామని తెలిపారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైల్‌ను కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చామని తెలిపారు. మెట్రో ఫేజ్2లో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించే ప్రతిపాదనలతో తయారు చేసిన డీపీఆర్ ను కేంద్రానికి సమర్పించామని చెప్పారు.

**మూసీ పునరుజ్జీవనం**

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం ఫేజ్-1 ప్రాజెక్టు కింద పనులు చేస్తామని తెలిపారు. మూసీ ప్రాజెక్టులో భాగంగానే గోదావరి ఫేజ్ -2, ఫేజ్-3 పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2.5 టీఎంసీల గోదావరి జలాలను మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తరలిస్తామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ పరివాహకాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నామనీ, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజనల్ కనెక్టివిటీ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. నాస్కామ్ జీసీసీ ల్యాండ్ స్కేప్ రిపోర్ట్ 2026 ప్రకారం దేశంలో కొత్తగా ఏర్పాటైన బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో 50 శాతం హైదరాబాద్‌ను ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా మూడు లక్షల ఉద్యోగాలు దక్కబోతున్నాయన్నారు. 2030 నాటికి తెలంగాణ టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యమని తెలిపారు. దీంతో ఐదు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దండి**

తెలంగాణలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని సీఎం చెప్పారు. పంటల మార్పిడి ద్వారా తెలంగాణను సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దాలని రైతులకు పిలుపునిచ్చారు. రూ.20,616 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశామనీ, ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే సౌరశక్తితో నడిచే పంప్ సెట్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి రూ. 1,56,496 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పటివరకు 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు రూ.11 వేల 903 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అన్నదాతకు నష్టం రావద్దని దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. యాసంగి సీజన్‌లో దేశంలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం చెప్పారు. మొక్కజొన్నల కొనుగోళ్లకు సుమారు రూ. 4, 275 కోట్లు, జొన్న కొనుగోళ్లకు రూ.1,154 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు.

**విద్యపై ఫోకస్**

రెండున్నరేండ్లలో 67,763 పోస్టులను భర్తీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలలో టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. పేదరికం పోవాలన్నా, కుల, మత అంతరాలు తగ్గాలన్నా విద్యయే కీలకమని నొక్కి చెప్పారు. ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందిందని గుర్తుచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా 838 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తామనీ. మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరించబోతున్నామన్నారు.

# శిల్పానగర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం..

**హాజరైనా నాగారం కాంగ్రెస్ నేతలు..**
**ప్రజల పాలనలో పేదల సొంతింటి కల నెరవేరింది. ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**





**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని శిల్పానగర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ నికి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అద్వర్యం లో మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్ ప్రారంభం చేశారు. పేదల సొంతింటి కలను కాంగ్రెస్ పార్టీ ప్రజల పాలనా ద్వారా రేవంత్ రెడ్డి ద్వారా సాకారం జరిగింది అని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్ , కౌకుంట్ల జీవన్ రెడ్డి, మాది రెడ్డి వెంకట రెడ్డి, మాజీ కౌన్సిలర్ హరిబాబు, వంగేటి పర్వత్ రెడ్డి, సుమిత్ర సురేష్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ , మాజీ ఎంపీటీసీ పంగ ముత్యాలు, కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కందడి శ్రీనివాస్ రెడ్డి, చింత్యాల శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్, పంగ సంతోష్ , సన్నీ యాదవ్, నరసింహ, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక నూతన మంత్రివర్గ విస్తరణలో మూడవసారి క్యాబినెట్ హోదా అవకాశం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కర్ణాటక నూతన మంత్రివర్గ విస్తరణలో మూడవసారి క్యాబినెట్ హోదా అవకాశందక్కించుకున్న ఆల్ ఇండియా వీర శైవ మహాసభ అధ్యక్షులు, బాల్కి శాసనసభ్యులు శివ శ్రీ ఈశ్వర్ ఖండ్రే గారికి వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ ఈ గౌరవప్రదమైన అవకాశాన్ని కల్పించిన డీ కే. శివకుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు శ్రీ ఈశ్వర్ కండ్రే గారు తన పదవిలో మరింత సమర్థవంతంగా ప్రజాసేవ చేస్తూ, వీరశైవ లింగాయత్ సమాజ అభ్యున్నతికి మరియు రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాము అన్ని తెలంగాణ వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు సిహెచ్ బస్వరాజ్, సులగంటి సిద్దేశ్వర్, శివరాజ్ పాటిల్, వీరశైవ లింగాయత్ సమాజం సదాశివపేట అధ్యక్షులు గందిగా రాజు, జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గన గారి మల్లికార్జున్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పేద కుటుంబానికి ఆర్థికంగా ఆదుకున్న మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్

**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్** లక్ష్మణ్ నాయక్‌ను ఆదుకోండి అని సోషల్ మీడియా ద్వారా తెలిపిన మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. దుండిగల్ డివిజన్ గాగిల్లాపూర్ తండాకు చెందిన కాట్రోత్ లక్ష్మణ్ నాయక్, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దినసరి కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న లక్ష్మణ్ నాయక్, ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో, వైద్య పరీక్షలు చేయించుకోగా, ఆయన రెండు కిడ్నీలు మరియు, లివర్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మణ్ నాయక్ కుటుంబం అత్యంత దయనియా స్థితిలో ఉంది. ఆయనకు పెళ్లి కావాల్సిన నలుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. తండ్రి అనారోగ్యంతో ఉండటంతో కుమారుడు చదువు మానేసి, ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తూ కుటుంబ పోషణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. వైద్య ఖర్చులు



భరించలేని పరిస్థితిలో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన వంతు సహాయంగా రూ.10,000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చిన్న చాలి చాలని ఇల్లులో నివసిస్తూ అనేక కష్టాలు పడుతున్న ఈ కుటుంబాన్ని మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే ఈ విషయాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి, ఎమ్మెల్యే వివేకానంద దృష్టికి, మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ శంబిపూర్ క్రిష్ణ దృష్టికి తీసుకు వెళ్తానని, ప్రభుత్వ పరంగా సహాయం అందేలా ప్రయత్నిస్తానని, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలిపారు.

# ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు -- రోడ్డు విస్తరణ బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్‌పూర్, జూన్ 3 వాస్తవ తెలంగాణ:** అమీన్‌పూర్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చివేత మార్కింగ్ చేసిన ఇళ్లను మినహాయించి, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు. బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రోడ్డు విస్తరణ వల్ల ఇళ్లు దెబ్బతినకుండా ఉండేందుకు, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ఈ అంశంపై వారం రోజుల్లోనే నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సంయుక్త సమావేశం నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. బాధిత ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని, పేద ప్రజలకు గరిష్ట న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, రఘువంశీ, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాము, భరద్వాజ్, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్ గా అందరూ సమన్వయం తో పనిచేయాలి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట కార్యకర్తల సమావేశం లో సదాశివపేట వ్యవహారాల ఇంచార్జ్ తోపాజి అనంత్ కిషన్. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు పని చేయాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ అన్నారు. బుధవారం సదాశివపేట పేట పట్టణం లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదాశివపేట కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గా తోపాజి అనంత్ కిషన్ నియామకం అయిన అనంతరం జరిగిన మొదటి సమావేశం ఇది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోపాజి అనంత్ కిషన్ మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు, వార్డ్ ఇంచార్జి లు అందరూ సమన్వయం తో పనిచేయాలన్నారు. ఎవరి వార్డు పరిధి లో వారు పనిచేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవని వార్డుల్లో వార్డ్ ఇంఛార్జ్ లదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెసు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సారథ్యం లో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మునిపల్లె సత్యనారాయణ, చిరు, వాసిం, సిద్దన్న, కంది కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి, పట్నం సుభాష్, చోటు భాయ్, మున్సిపల్ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, అరుణ్ కుమార్, నాగరాజు, నర్సింలు, విష్ణు వర్ధన్ రెడ్డి, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ 'పోలీస్' ముఠా ఆటకట్టు!

**వ్యాపారులే టార్గెట్‌గా హైటెక్ దోపిడీ!**
**హరియాణా సస్పెండెడ్ కానిస్టేబుల్ శిక్షణతో నేరాలు**
**నలుగురు నిందితుల అరెస్ట్.. తుపాకులు, ఖాకీ దుస్తులు స్వాధీనం**
**జగద్గిరిగుట్ట , కూకట్పల్లి సి సి ఎస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్**
**మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన డిసిపి కోటిరెడ్డి**















**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** జీడిమెట్ల: కటకటాల వెనుక పరిచయం.. బయటకు వచ్చాక ఒక ముఠాగా ఏర్పాటు.. వాళ్లలో ఒకరు సస్పెండ్ అయిన రియల్ కానిస్టేబుల్.. ఇంకేముంది, పోలీసుల లాగా ఎలా ప్రవర్తించాలి? ఎవరిని ఎలా బెదిరించాలి? అనే దానిపై పక్కా ట్రైనింగ్. యూనిఫాంలు, ఫేక్ ఐడీలతో రోడ్డెక్కిన ఈ ముఠా అచ్చం సినిమాల్లో లాగానే వ్యాపారులను టార్గెట్ చేసి కిడ్నాప్‌లకు పాల్పడింది. కానీ, టెక్నాలజీ ముందు వాళ్ళ ఆటలు సాగలేదు. జగద్గిరిగుట్ట, కూకట్పల్లి సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో సరిగ్గా ఇలాంటి ముఠానే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

**జైలు నుంచి ఆపరేషన్ ఖాకీ వరకు...**

ఏపీకి చెందిన రౌడీ షీటర్ నాగరాజు రఘువర్మ (ఏ1), హరియాణాకు చెందిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్ సహా మరికొందరు జైలులో కలుసుకున్నారు. బయటకు రాగానే నాగరాజు మాస్టర్ మైండ్‌తో, సునీల్ కుమార్ సాంకేతిక, పోలీసు శిక్షణతో ఒక పక్కా ప్లాన్ వేశారు. ఫేక్ ఐడీలు, ర్యాంక్ బ్యాడ్జీలు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్ సమకూర్చుకుని ఒక నకిలీ పోలీస్ స్టేషన్‌నే తమ కార్లలో సృష్టించుకున్నారు.

**వ్యాపారిని టార్గెట్ చేసి...**

కూకట్‌పల్లిలోని జయనగర్‌కు చెందిన వ్యాపారి కావూరి పూర్ణచంద్రరావును టార్గెట్ చేసిన ఈ ముఠా, మే 18, 2026న జగద్గిరిగుట్ట శోభోదయ కాలనీ సమీపంలో అతను బైక్‌పై వెళ్తుండగా కారులో వచ్చి అడ్డగించింది. తాము పోలీసులమని, అతడిపై హరియాణాలో క్రిమినల్ కేసు నమోదైందని బెదిరించిన ఆ నకిలీ పోలీసులు.. నమ్మకం కలిగించేందుకు ఏకంగా ఒక ఫేక్ వీడియో కాల్ ద్వారా తమ ముఠాలోని మరొకరితో పోలీస్ అధికారిలా మాట్లాడించారు. అనంతరం పూర్ణచంద్రరావును బలవంతంగా కారులో ఎక్కించుకుని సూర్యాపేట వైపు కిడ్నాప్ చేశారు. మార్గమధ్యలో అతన్ని భయభ్రాంతులకు గురిచేసి ఏటీఎం ద్వారా లక్ష రూపాయలు, ఫోన్‌పే ద్వారా మరో లక్ష రూపాయలు డ్రా చేయించడంతో పాటు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా మొత్తం కలిపి ఏకంగా రూ.5,26,000 దోచుకున్నారు. ఆ తర్వాత అతన్ని దారుణంగా కొట్టి, ఫోన్ సిమ్ కార్డు లాగేసుకుని, కేవలం ఒక బేసిక్ మొబైల్ మాత్రమే చేతిలో పెట్టి నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసి పారిపోయారు. బాధితుడి పిర్యాదు మేరకు జగద్గిరి గుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

**ఫేషియల్ రికగ్నిషన్.., ట్రాఫిక్ చలన్లతో..**

పోలీసులమంటూ తిరుగుతున్న ఈ ఫేక్ పోలీసుల గుట్టు రట్టు చేయడానికి రియల్ పోలీసులకు టెక్నాలజీయే పెద్ద ఆయుధమైంది. కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా రంగంలోకి దిగారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, ట్రాఫిక్ చలాన్లు, మరియు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ (యాంబిస్ యాప్) ఉపయోగించి నిందితుల కదలికలను ట్రేస్ చేశారు. పక్కా ఆధారాలతో మాస్టర్ మైండ్ నాగరాజు సహా నలుగురిని (యశ్వంత్ సింగ్, సత్యభాన్ సింగ్, నాగేంద్ర వర్మ) అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భారీగా ఫేక్ పోలీస్ సామగ్రిని, ఆయుధాలను, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముఠాకు శిక్షణ ఇచ్చిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్, మరో సభ్యుడు ప్రదీప్ కుమార్ పరారీలో ఉన్నారు.

**నిధితుల నేర చరిత్ర ఇది...**

కాగా పట్టుబడిన నిందితులకు నేర చరిత్ర ఉన్నట్లుగా డీసీపీ పేర్కొన్నారు. ముఠా ప్రధాన సూత్రధారి అయిన నాగరాజు రఘువర్మ అలియాస్ కార్తికేయ పై తెలుగు రాష్ట్రాలతో పాటు జార్ఖండ్ లో మొత్తం 12 కేసులు ఉన్నాయి. మాదాపూర్, కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో గతంలో ఇతనిపై రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదైంది. ఏపీలోని పోదూరు పీఎస్‌లో రౌడీషీటర్. మరో నిందితుడు యశ్వంత్ సింగ్ అలియాస్ రాహుల్ (యూపీ) గతంలో ఒక చోరీ కేసులో నిందితుడు, ప్రదీప్ కుమార్ మిశ్రా (బీహార్) తెలంగాణలోనే ఏకంగా 14 ఆస్తి నేర కేసుల్లో నిందితుడుగా (ప్రస్తుతం పరారీ), సత్యభాన్ సింగ్ అలియాస్ ఠాకూర్ (యూపీ) దుండిగల్, ఆర్‌సీ పురం పీఎస్ పరిధిలో జరిగిన దోపిడీ కేసుల్లో నిందితుడుగా, తంగెళ్లపల్లి నాగేంద్ర వర్మ (మహబూబాబాద్) పై అబిడ్స్, చిలకలగూడ, సైదాబాద్, సైబర్ క్రైమ్ పీఎస్‌లలో కలిపి 5 కేసులు ఉన్నాయి అని తెలిపారు.

**డీసీపీ అభినందనలు..**

ఇక కేసు చేదనలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అధికారులు కుత్బుల్లాపూర్ ఎ సి పి బాలగంగి రెడ్డి, నాగేశ్వర్ రావు (క్రైమ్స్ ఏసీపీ), పి. నరేంద్ర రెడ్డి (జగద్గిరిగుట్ట డీఐ), కె. రవికుమార్ (సీసీఎస్ ఇన్‌స్పెక్టర్), కానిస్టేబుళు పురాన్ దాసు, నరేష్ , నరేష్ గౌడ్, సుమ, కూకట్‌పల్లి సీసీఎస్ టీమ్ ఎస్ ఐ నరసింహ, ఎలియాజర్, అర్జున్ కుమార్ , అంజి, అస్గర్ , చందర్ లను డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వారికి రివార్డ్ అందేవిధంగా సిఫార్సు చేయడం జరుగుతుందని అన్నారు.

## వర్షాకాల అకాల పరిస్థితి లలో అత్యవసర పరిస్థితుల సమీక్షా సమావేశం లో డిసి వాణి రెడ్డి..

**-పాల్గొన్నా పోలీస్ సిఐ బాలస్వామి. ట్రాఫిక్ సిఐ రవీందర్..**





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ వర్షాకాల సంసిద్ధత సమావేశము ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి నిర్వహించిన ఈ వర్షాకాలంలో ప్రజా రక్షణకు, అత్యవసర సేవల సమన్వయానికి తీసుకోవలసిన చర్యల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో , మున్సిపల్ సిబ్బంది మరియు పోలీసు విభాగాలు క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన తక్షణ చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య సూచనలు మున్సిపల్ సిబ్బంది చేపట్టవలసిన చర్యలునాలా పూడికతీత: లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా డ్రైనేజీలు, నాలాల్లోని చెత్తను తక్షణమే తొలగించాలి.కల్వర్టుల క్లీనింగ్: నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా కల్వర్టులను పూర్తిగా శుభ్రం చేయాలి.మ్యాన్‌హోల్స్ పర్యవేక్షణ: తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు మూతలు వేయడం, ప్రమాదకరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు పెట్టడం చేయాలి.అత్యవసర బృందాలు: చెట్లు విరిగిపడినా, నీరు నిలిచినా తక్షణమే స్పందించేందుకు (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలను సిద్ధంగా ఉంచాలి.రసాయనాల పిచికారీ: దోమల నివారణకు, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు ఫాగింగ్ చేయాలి.ట్రాఫిక్ పోలీసు విభాగం బాధ్యతలుడైవర్షన్ ప్లాన్స్: నీరు ఎక్కువగా నిలిచే రోడ్లను గుర్తించి, ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలను సిద్ధం చేసుకోవాలి.ట్రాఫిక్ నియంత్రణ: భారీ వర్షాల సమయంలో వాహనాలు నిలిచిపోకుండా జంక్షన్లలో అదనపు సిబ్బందిని కేటాయించాలి.ప్రమాదాల నివారణ: రోడ్లపై గుంతలు ఉన్న చోట వాహనదారులను అప్రమత్తం చేసేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయాలి. లా అండ్ ఆర్డర్ పోలీసు విభాగం విధులుసమన్వయం: మున్సిపల్ అధికారులతో కలిసి 24/7 కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షించాలి.రెస్క్యూ ఆపరేషన్స్: లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలించడంలో సహాయపడాలి.పుకార్ల నియంత్రణ: వర్షాలు, వరదలపై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను అరికట్టాలి.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాజీవ్ రెడ్డి డిప్యూటీ ఇంజనీర్ నరేష్ ట్రాఫిక్ విభాగం సిఐ రవీందర్ పోలీస్ లా అండ్ ఆర్డర్ విభాగం సిఐ బాలస్వామి గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ లో ఎస్ఐఆర్ కార్యక్రమనికి పూర్తిగా సహకరించాలి. ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**-తప్పుడు చిరునామాతో ఉన్నా ఓట్ల వివరాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. ముప్పు శ్రీనివాస్ రెడ్డి**



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు మరియు కాలనీ వాసులందరికీ నమస్కారం. మన కాలనీలలోని కొన్ని ఇళ్ల చిరునామాలపై సంబంధిత కుటుంబాలకు తెలియకుండా అనర్హంగా లేదా తప్పుగా ఓటర్లు నమోదై ఉండవచ్చనే అంశంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మీ ఇంటి చిరునామాపై నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి, అక్కడ నివసించని వారి పేర్లు ఉన్నట్లయితే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత.ఈ నెలలో ప్రభుత్వం (ఎస్ ఐ ఆర్)కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటరు వివరాలను ధృవీకరిస్తారు. ఆ సమయంలో మీ ఇంటి వివరాలను సక్రమంగా తెలియజేసి, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దేందుకు పూర్తి సహకారం అందించాలని కోరుతున్నాము.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితాలు అత్యంత అవసరం. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారులకు సహకరించి, ఓటరు జాబితాల్లోని పొరపాట్లను సరిదిద్దే ప్రక్రియలో భాగస్వాములు కావాలి. మన కాలనీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు మరియు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం మీ అందరి సహకారం ఎంతో అవసరం. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను అని ముప్పు శ్రీనివాస్ రెడ్డి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. తెలిపారు.

# గ్రేటర్ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వండి

## -అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఇవ్వాలి
## -ముఖ్యమంత్రికి జీహెచ్ జే సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి








**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం లేదా సభ్యులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, జర్నలిస్టుల్లో వివక్ష చూపొద్దని సమావేశం కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కేటగిరీల జర్నలిస్టులకు 200 చ. గ స్థలాన్ని ఫ్యూచర్ సిటీలో కేటాయించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సొసైటీలో సభ్యత్వం తీసుకున్న 1350 మంది గ్రేటర్ జర్నలిస్టులు 18 ఏళ్ళుగా ఇంటి జాగల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే ఎంతోమంది జర్నలిస్టులు స్థలం పొందకుండానే చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, మొన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ఎటువంటి నిర్ణయం లేదని, నిన్న జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళస్థలాల మాటే లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

**మద్దతు ప్రకటించిన కోదండరాం**

సొసైటీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని సమావేశానికి వినిపించారు. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి తన మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రితో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమావేశానికి రావాల్సిన రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కూడా అత్యవసర పని వల్ల రాలేకపోయారు. ఆయన కూడా సొసైటీ సమావేశానికి మద్దతు తెలియజేశారు. అంతకు ముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశిదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్,సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల ఎంపీడీవో సమావేశ మందిరంలో మండలం మరియు మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద 75 మంది లబ్ధిదారులకు రూ.75,08,700 విలువైన చెక్కులు, అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి కింద 47 మంది లబ్ధిదారులకు రూ.20,18,000 విలువైన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ సురేందర్, శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, పలు గ్రామాలకు సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



# ఫిన్లాండ్ లో విద్యా వ్యవస్థ అధ్యయనం చేసి వచ్చిన ఉపాధ్యాయుడు బాలాజీకి సన్మానించిన చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ఫిన్లాండ్లో విద్యావ్యవస్థలు అధ్యయనం చేసి వచ్చిన శంకర్ పల్లి పట్టడానికి చెందిన ఉపాధ్యాయుడు బాలాజీకి మునిసిపల్ చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాలాజీ విద్యా వ్యవస్థను అధ్యయనం చేయడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన తనపై ప్రేమ చూపి ఆదరణ, గౌరవం కల్పించిన చైర్ పర్సన్ ప్రవీణ్ కుమార్ కు, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను నేర్చుకున్న ఉత్తమ విద్యా విధానాలను మన విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగించేందుకు మరింత కృషి చేస్తానని చెప్పారు. ఈ సన్మానం తన ఒక్కరికే కాదు, విద్యారంగంలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయునికి దక్కిన గౌరవంగా భావిస్తానని బాలాజీ అన్నారు. అనంతరం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో సీసీ రోడ్డు, పార్కు పనులకు భూమి పూజను చైర్పర్సన్ నిర్వహించారు.

# నేటి నుండి చౌటకూర్ మండలంలో గ్రామసభలు





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ పత్రిక కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 03** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చౌటకూర్ మండలంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించుచున్నట్లు మండల ప్రత్యేక అధికారి పశు సంవర్ధక శాఖ సంచాలకులు వసంత కుమారి తెలిపారు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు నాలుగు రోజులపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు షెడ్యూలు ను ప్రకటించారు 4వ తేదీన చౌటకూర్ కొర్పోల్ బద్రి గూడెం సరాపల్లి 6వ తేదీన శివంపేట్, వెండి కాల్, లింగంపల్లి వెంకట కిష్టాపూర్, 8న సుల్తాన్పూర్ పోసానిపల్లి బొమ్మరేడ్డిగూడెం10 న చక్రియల్, తాడు దాన్ పల్లి గంగోజిపేట్, ఉప్పరిగూడెం పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు పంటల సాగు విధానం పంటల మార్పిడి వాతావరణ పరిస్థితులు పారిశుద్ధ్యం ఇంకుడు గుంతలు వీధి దీపాలు ముళ్ళ చెట్లు తొలగింపు రక్షిత తాగునీరు జల సంరక్షణ మన సంరక్షణ వన మహోత్సవం ఎస్ ఐ ఆర్ మహిళా శిశు సంరక్షణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో కే శంకర్ తాసిల్దార్ నామాల కిష్టయ్య, ఎంపీ ఓ సువర్ణ ఏ ఈ ఓ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - పాతికేళ్ల తర్వాత గురువులతో కలయిక..

## జిన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్/ (జూన్03)** దాదాపు పాతికేళ్ల తర్వాత తమ బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువుల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాధారం శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. కొందరు తమ వద్ద భద్రపరచుకున్న పాత ఫొటోలను చూపించుకుంటూ ఆ రోజుల మధుర క్షణాలను మరోసారి ఆస్వాదించారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకుంటూ వారి ఆశీస్సులు పొందారు.పూర్వ విద్యార్థులలో పలువురు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువులకు ఆనందాన్ని కలిగించింది., ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తమ శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు. "విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గౌరవం" అని పేర్కొంటూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాన్ని తీర్చిదిద్దిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను గురువుల నుంచే నేర్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. తమపై గురువుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు.సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆత్మీయతకు, గురు-శిష్య, బంధానికి ప్రతీకగా నిలిచాయి. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న ఈ కలయిక అందరి హృదయాలను హత్తుకుని, మరపురాని అనుభూతులను మిగిల్చిందని గురువుల ఆశీస్సులు, స్నేహితుల అనుబంధాలు జీవితాంతం తమతోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# పర్యావరణం పై ప్రతి పౌరునికి సామాజిక స్పృహ ఉండాలి









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సహకారముతో జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా పర్యావరణం పై అవగాహన, సింగిల్ ప్లాస్టిక్ వినియోగాల వల్ల నష్టం అనే అంశాలకు సంబంధించి వకృత్వ మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ మరియు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి జిల్లా పర్యావరణ ఇంజనీర్ విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పర్యావరణ నియంత్రణ బోర్డు అధికారి మరియు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి మాట్లాడుతూ సింగిల్ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ సంబంధిత వ్యాధులు రావడమే కాక జంతు, వృక్షజాలం మనుగడకే ప్రమాదమని, ప్రతి ఒక్కరూ పర్యావరణం పైన అవగాహన కలిగి ఉండి పర్యావరణానికి కాలుష్యాన్ని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలనిదాని బదులుగా మట్టిలో సులభంగా కలిసిపోయే జనపనారవస్తులు, కాగితపు తయారీ వస్తువులను ప్రతి ఒక్కరూ వాడినప్పుడే పర్యావరణంలో సమతుల్యత ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు. యువతలో పర్యావరణం పై అవగాహన కల్పించడానికి "సింగిల్ ప్లాస్టిక్ వినియోగ నివారణలో యువత పాత్ర అని అంశముపై వకృత్వపు పోటీని మరియు ఘన వ్యర్థాల నిర్వహణపౌరుల బాధ్యత అనే అంశముపై వ్యాసరచనను నిర్వహించడం జరిగిందని తెలిపినారువ్యాసరచనలోజి. మహేష్ గౌడ్ ప్రథమ ఎన్.సంతోష్ కుమార్ ద్వితీయ ఎం.సిద్ధార్థ తృతీయ బహుమతులను గెలిపొందిన్నారని తెలిపినారు. అదేవిధంగాసింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వకృత్వపు పోటీలో జి. మహేష్ గౌడ్ ప్రథమఎన్.సంతోష్ కుమార్ ద్వితీయ ఆంద్రూ తృతీయ బహుమతులను గెలుపొందినారని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణంలో సమతౌల్యాన్ని కాపాడడానికి కృషి చేయాలనిఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత నేటి యువతపై ఉందని మనమందరము ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి భూమిలో కరిగే వస్తువుల వినియోగాన్ని పెంపొందించాలని, ప్రధానంగా ఆహార పదార్థాలు, కూరగాయల వంటి వాటి వినియోగంలో జ్యూట్ బ్యాగులు, వస్త్రముతో తయారుచేసిన బ్యాగులు, పేపర్ బ్యాగులను వాడాలని, ప్లాస్టిక్ వినియోగముపై పూర్తిగా ఆధారపడడం తగ్గించాలని,

అప్పుడే ఈ భూమిపై జంతు, జీవ, వృక్షజాతుల మనుగడ సాధ్యమై, వాయు,భూమి, నీటి కాలుష్యాలు తగ్గడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్ జిల్లా పర్యావరణాధికారి మాధవ రెడ్డి జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త సేకరణకు బుట్టల పంపిణీ



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ పత్రిక కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 03** చౌటకూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో తడి పొడి చెత్త సేకరణకు మహిళలకు ప్రత్యేకంగా చెత్త బుట్టలను పంపిణీ చేశారు సర్పంచ్ బేగారి రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే శంకర్ ఎంపీ ఓ సువర్ణ లు హాజరై ఇంటింటికి చెత్త బుట్టలను అందజేశారు ఒక్కో ఇంటికి రెండేసి బుట్టలను పంపిణీ చేశారు ఇళ్ల వద్దనే తడి పొడి చెత్తను వేరువేరుగా వర్గీరింకచాలని ఎంపీడీవో శంకర్ సూచించారు గ్రామంలో ఎక్కడ పడితే చెత్త చెదారాన్ని పారాపోయొద్దని సూచించారు బుట్టలోని తడి పొడి చెత్తను వేరువేరుగా వేసి పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది వచ్చిన సమయంలోనే ట్రాక్టర్లో వెయ్యాలన్నారు సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని చెత్త బుట్టలను సమకూర్చుకునేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్ రాజు ను ఎంపీడీవో శంకర్ అభినందించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శులామతి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## మిత్రుని పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన ఆప్త మిత్రుడి పెళ్లిరోజు వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వప్న నర్సింలు దంపతులకు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేహించి పులిమామిడి రాజు మమత దంపతులు ఇరువురుకి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు బగిలి విష్ణు షకీల్ యాదగిరి మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు అనిల్ అఖిల్ రాము, సోమ శంకర్ మొదలగువారు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## బొమ్మ రెడ్డి గూడెంలో గిరిజనులపై దాడి



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ పత్రిక కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 03** చౌటకూర్ మండలం బొమ్మ రెడ్డి గూడెం గిరిజన తండా కు చెందిన వారిపై అదే గ్రామానికి చెందిన పలువురు దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది గిరిజన తండాకు చెందిన జాదావత్ వాలి బాయ్ శివరాం అరవింద్ అభిలాష్ లు పాడి గేదె కనిపించకపోవడంతో వెతకడానికి గ్రామ పొలిమేర లోకి వెళ్లారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన బొమ్మ రాజు అంజయ్య రమేష్ విష్ణు భూమయ్యలు మద్యం మత్తులో అకారణంగా దాడికి పాల్పడడంతో జధావత్ వాలీబాయి కి తలకు తీవ్ర గాయాలయ్యాయని బాధితులు తెలిపారు అమాయక గిరిజనుల పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు దాడికి పాల్పడిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుల్కల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కి పలు మౌలిక అంశాల పై వినతి పత్రం అందించినా అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్



NAGARAM RAMPALLY MMC ALL COLONIES WELFARE ASSOCIATION
Regd No: 307 /2026
Plot No 21, Ayyappa Colony, Rampally, Keesara Mdl, Medchal Dist, Telangana

President
Cell : [illegible]

Working President
Ch. Sainath Goud
Cell : [illegible]

Vice President
Ch. Devi Vara Prasada Rao
Cell : [illegible]

Joint Secretary
P. Kumar Yadav
Cell : 9493767076

Date: 03-June-2026

General Secretary
Praveen Raju
Cell : 9533312349

Treasurer
T. Ram Reddy

Organising Secretary
S. Bhaskar Reddy

Executive members
M. Srinivas Rao
Y. Hanumanth Rao
P. V. Raghava Rao

Legal Advisor
Vijay Kumar Ramavath
Cell : 9985815567

Advisory Committee
Muppu Srinivas Reddy
K. Nagaraju Yadav
Tella Sridhar
Gangaraju Harikrishna
Ravinder Tiwari
D. RajaShekher

Co-ordinators
T. Jalendra Chary
R. Sri Balaji Choudhary
M. Rajender
M. Ramakrishna
Kishan Naik
P. Ramulu
Balachary
A. Narender
Krishna Prasad
D. Mallesham
V. Ramakrishna
N. Nagaraju
N. Poorna chandra Reddy
D. Shankar
D. Prabhu Vardhan Reddy
K. Durga Prasad
Vanteru Somi Reddy
Dr. G. Srinivasulu
E. Krishna Yadav
Satyaprasad Rao
G. Sateesh

[illegible]

The association is fully prepared to coordinate with the visiting municipal officials and guide them through the worst-affected pockets during their inspection.

We look forward to your proactive support in transforming our locality into a safer and cleaner living space.

Thanking you,

Yours faithfully,
Nagaram Rampally MMC
All Colonies Welfare Association



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బుధవారం, నాగారం రాంపల్లి, అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ నుండి ఒక ప్రతినిధి బృందం, ఎంఎంసి కమీషనర్ ఐఏఎస్ వినయ్ కృష్ణారెడ్డి ని అధికారికంగా కలవడం జరిగింది.నాగారం మరియు రాంపల్లి ప్రాంతాల వ్యాప్తంగా రోడ్లు, మరియు డ్రైనేజీ అభివృద్ధి పనుల తక్షణ ఆవశ్యకతను వివరిస్తూ ప్రతినిధి బృందం అధికారిక వినతిపత్రాన్ని వినయ్ కృష్ణారెడ్డి కి అందించారు. అంతేకాకుండా, నివాసితులు ఎదుర్కొంటున్న పౌర , మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించడానికి తమ కాలనీలను వ్యక్తిగతంగా సందర్శించవలసిందిగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని ఈ సందర్భంగా అభ్యర్థించారు.

**కమీషనర్ గారి హామీ:** కమీషనర్ ఆ వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించి, లేవనెత్తిన అంశాలను ,క్షుణ్ణంగా సమీక్షించి, తక్షణ చర్యలు తీసుకుంటామని ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్

**అధ్యక్షులు:** ఎం. వేణుగోపాల్ కార్యనిర్వాహక అధ్యక్షులు:సాయినాథ్ గౌడ్ ఉపాధ్యక్షులు:దేవి వరప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి:ప్రవీణ్ రాజు కోశాధికారి: రామ్‌రెడ్డి సంయుక్త కార్యదర్శి: కుమార్ యాదవ్ నిర్వహణ కార్యదర్శి: భాస్కర్ రెడ్డి **కమిటీ సభ్యులు:** హనుమంత్ రావు రాజా వంశీ శ్రీనివాస రావు రాఘవ రావు రామకృష్ణ (సమన్వయకర్త) పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు జన్మదిన శుభాకాంక్షలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ప్రజా సేవనే పరమావధిగా చేసుకున్న బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదిన శుభాకాంక్షలు చెట్టు ఫలాలతో గుర్తింపు పొందినట్లే, నాయకుడు తన సేవలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తాడుఅనే సామెతకు హరీశ్ రావు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగులోనూ ప్రజల పక్షాన నిలిచి విశిష్ట సేవలు అందించిన నాయకుడు హరీశ్ రావు అని పేర్కొన్నారు మంచి మనసుకు మించిన సంపద లేదు ప్రజల ప్రేమకు మించిన గౌరవం లేదుఅనే మాటలను నిజం చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించిన అరుదైన ప్రజానాయకుడిగా హరీశ్ రావు గుర్తింపు పొందారని అన్నారుఅంకితభావం క్రమశిక్షణ ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన నాయకత్వం రాష్ట్ర రాజకీయాలకు ఆదర్శమని పేర్కొంటూ, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలి తెలంగాణ ప్రజలకు మరింత కాలం సేవ చేసే శక్తి, సామర్థ్యాలను దేవుడు ప్రసాదించాలని కోరుకుంటూ హరీశ్ అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ మాజీ ఆర్థిక మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి సంక్షేమం బాటలో 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, కౌన్సిలర్స్ షేక్ హుస్సేన్, ఖాజీ మోయిస్, బాల్రెడ్డి, నాయకులు అంజనేయులు గౌడ్, శేఖర్, మహేందర్ గౌడ్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ అలీ, ఫైజాన్, కుమ్మరి రమేష్ ,సైఫ్ అలీ, రాకేష్ గౌడ్, హమీద్, ఆనంద్, హైమద్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు జన్మదిన వేడుకలు





**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రివర్యులు హరీష్ రావు జన్మదిన వేడుకలు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు అభిమాని అయినా నర్సాపూర్ మున్సిపల్ పదవ వార్డు కౌన్సిలర్ బుల్లెట్ రాజు. నర్సాపూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ పదవ వార్డ్ కౌన్సిలర్ అయిన బుల్లెట్ రాజు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు తెలంగాణ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం కల్పించాలని ఆయన దేవునితో కోరుకున్నారు. ఈ వేడుకల్లో పదవ వాడు( 10వ వార్డు ) కౌన్సిలర్ బుల్లెట్ రాజుతో పదవ వార్డ్ ఇంచార్జ నాగరాజు గౌడ్, రింగుల ప్రసాద్, నర్సాపూర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా, మాజీ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని నాయకులు కొనియాడారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్,డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదిన వేడుకలు





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** హరీశ్ రావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, ప్రభుత్వం ఆసుపత్రి లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , సదాశివపేట లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తదుపరి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్, హరీశ్ రావు సమర్థవంతమైన నాయకుడని కొనియాడారు. అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై అదే స్థాయిలో స్పందిస్తూ పనిచేసే నాయకుడు హరీశ్ రావు అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం హరీశ్ రావు పనితీరును మెచ్చుకునే వారని అన్నారు.హరీశ్ రావు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో పాటు మరింత మేధస్సు, శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, డాక్టర్ శ్రీహరి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, వేణుగోపాలస్వామి, సునీల్ జై, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణము, సదాశివపేట మండలంలోని వార్డులు గ్రామాల నుండి 400 బైక్ లతో సుమారు ర్యాలీ నిర్వహించడం జరిగినది స్థానిక బసవేశ్వర మందిరం నుండి ప్రారంభించిన బైక్ ర్యాలీ మహబూబ్ పాషా దర్గాలో హరీష్ రావు జన్మదిన సందర్భంగా దువా చేయడం జరిగినది, అక్కడినుండి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది, బస్టాండ్ వద్ద ధూమ్ దాం పాటల ప్రోగ్రాం,అన్నదాన కార్యక్రమం,54కేజీల భారీ కేక్ కటింగ్ చేయడం జరిగినది, ఈ సందర్భంగా వక్తలు గా శివరాజ్ పాటిల్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ పట్నం మాణిక్యం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ హకీమ్ మాట్లాడుతూ మొట్టమొదటి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా, ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రాజెక్టులు, మిషన్ భగీరథ నీళ్లు, కెసిఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి, 24 గంటల విద్యుత్ తదితర పథకాల అమలులో హరీష్ రావు ది ఎనలేని పాత్ర అని, వారు సదాశివపేట అభివృద్ధికి నిధులను కేటాయించారని, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సర్వమత ప్రార్థన చేసి అందరూ ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, కోడూరి అంజయ్య, తెలంగాణ ఉద్యమకారులు మల్లా గౌడ్, అమరేందర్ రెడ్డి, మన్సూర్, కౌన్సిలర్ సాతానిశ్రీశైలం, విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రమోహన్,ప్రకాష్,రామా గౌడ్,సెమీ,అవినాష్, సత్యనారాయణ,బరాడి శివ,మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టండి

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణన్యూస్** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కొల్లూరు, ఉస్మాన్ నగర్, నాగులపల్లి ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి కేటాయించడం జరిగిందని.. గత కొంతకాలంగా అసాంఘిక శక్తులకు, మత్తు పదార్థాలకు కేంద్రాలుగా తయారవుతున్నాయని.. వెంటనే చర్యలు చేపట్టడంతో పాటు మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం గచ్చిబౌలిలోని సిపి కార్యాలయంలో కమిషనర్ రమేష్ రెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల డివిజన్లలో గత కొంతకాలంగా మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువతతో పాటు విద్యార్థులు, పేద, మధ్యతరగతి ప్రజలు మత్తు పదార్థాలకు బానిసై.. అనారోగ్యానికి గురై ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అత్యధిక శాతం అత్యంత నిరుపేదలు జీవనం కొనసాగిస్తున్నారని.. మత్తు పదార్థాల వినియోగం మూలంగా కుటుంబాలు రోడ్డున పడటంతో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో వెంటనే చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏర్పడబోతున్నాయని సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిపి రమేష్ రెడ్డి.. అతి త్వరలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్స్ వాడకం మూలంగా ఎదురయ్యే పరిణామాలను ప్రజలకు స్వయంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం నిఘా పెట్టడంతో పాటు దుష్పరిణామాలపై వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.

# పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ గర్వించదగ్గ నేత, పార్టీకి బలమైన సైనికుడు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నేత గౌరవ శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రి లో అన్నదాన కార్యక్రమం,పండ్ల పంపిణీ



మరియు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,పిఎంకె సభ్యులు పాల్గొని తన్నీరు హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# గుమ్మడిదలలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు




**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని చౌరస్తాలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరిష్ రావు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న హరీష్ రావు ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలము వెంకటపూర్ గ్రామానికి చెందిన మాణిక్ రెడ్డి కి మంజూరైన సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.

# హైదర్ నగర్ డివిజన్ ను ఎమ్మెల్యే సహకారంతో

## అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్తాం- మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో పునర్నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ పైప్ లైన్ పనులను పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ఆదేశానుసారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పునర్నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ లైన్ పనులను నాణ్యతతో నిర్మించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని చెప్పడం జరిగింది, అలానే ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వచ్చిన ఎమ్మెల్యే సహకారంతో తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,హా అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం - మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం రాత్రి మరియు బుధవారం రోజు కూడా జల మండలి ఉన్నతధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నీటి పారుదల మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసమై సమస్య మొదలైందని, గత వారం రోజుల నుండి ప్రజల ఇబ్బందులను గుర్తించి పలుమార్లు సందర్శించి, నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కరించడానికి శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో మరియు అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు చేస్తున్నామని తెలియచేసారు. ఈరోజు కూడా అధికారులతో కలిసి అక్కడే ఉండి ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులలో భాగంగా గతంలో తవ్విన గుంతలో జమైన నీటిని మోటార్ సహాయంతో తొలగించి సమస్యను పరిష్కరించామని తెలియ చేసారు. వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్మయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని అన్నారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున కొన్ని ఇబ్బం దులు కూడా ఎదురవ్వుతున్నాయని వాటిని ప్రజలు అర్థం చేసుకుని నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు ఓపికతో ఉండాలని, రోడ్డు విస్తరణ జరిగితే మన ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి ట్రాఫిక్ కష్టాలు తొలగి ప్రయాణం సాఫీగా సాగుతుందని వివరించారు. కార్యక్రమంలో జల మండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్పల్లి జోన్ జీఎం హరి శంకర్, డిజిఎం శ్రీనివాస్ రాజు,నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్,ఖలీమ్, మహేష్,రాజు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి గీతం పెద్దపీట



GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో విద్యార్థులకు మార్గనిర్దేశం.వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విద్యార్థులకు స్పష్టత, దిశానిర్దేశం అందించే లక్ష్యంతో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్, శిక్షణ, మార్గదర్శనం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను, కెరీర్ మార్గాలను నిర్మించుకోవడంలో సహాయపడటానికి రూపొందించిన సమగ్ర కెరీర్ మార్గ సూచీల శ్రేణిని ప్రవేశపెట్టారు.నేటి విద్యార్థులకు అపారమైన ఆశయాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న అనేక రంగాలలో సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో వారు తరచుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని టీఎంసీజీ నిపుణులు గుర్తించారు. దానిని అధిగమించేలా, ప్రాథమిక అభ్యాసం నుంచి పరిశ్రమకు సిద్ధమయ్యే వరకు విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేసే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలను వారు అభివృద్ధి చేశారు.కృత్రిమ మేధ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్ చెయిన్, వీఎల్ఎస్ఐ వంటి మరెన్నో సాంకేతికతలు అభివృద్ధి చెందడంతో, విద్యార్థులు తమ వృత్తి ప్రయాణాన్ని ఎక్కడ, ఎలా ప్రారంభించాలో గుర్తించడంలో తరచుగా తడబడుతున్నారు. ఈ అవసరాన్ని తీరుస్తూ, కొత్తగా ప్రారంభించిన మార్గ సూచీలు వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి స్పష్టమైన, ఆచరణాత్మకమైక అభ్యాస మార్గాన్ని అందిస్తున్నాయి. సాంకేతికేతర కెరీర్ రంగాలతో సహా, మరిన్ని అదనపు మార్గ సూచీలు కూడా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి.ఈ కార్యక్రమం గురించి డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ, టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం అత్యవసరమని స్పష్టీకరించారు. తాము రూపొందించిన మార్గదర్శకాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఒక లక్ష్యంతో, నిర్మాణాత్మక మార్గదర్శనంతో అభివృద్ధి చెందుతున్న రంగాలను అన్వేషించంలో సహాయపడటానికి ఉద్దేశించినట్టు తెలియజేశారు.'ఏమి నేర్చుకోవాలి, ఎప్పుడు నేర్చుకోవాలి, ప్రాథమిక స్థాయి భావనల నుంచి పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా ఎలా ఎదగాలి అనే విషయాలను విద్యార్థులు అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ మార్గ సూచీలను రూపొందించాం. ఒక విద్యార్థి ఒక రంగాన్ని మొదటిసారి అన్వేషిస్తున్నా లేదా నైపుణ్యాలను పెంచుకునే తదుపరి దశకు ప్రణాళిక వేస్తున్నా, ఈ వనరులు ఒక విలువైన ప్రారంభ బిందువుగా ఉపయోగపడతాయి' అని డాక్టర్ రోజీనా వివరించారు.పరిశ్రమ పోకడలు, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా నిరంతరం అధునాతనను సంతరించుకునే సజీవ పత్రాలుగా ఈ మార్గ సూచీలను రూపొందించారు. భవిష్యత్ అభ్యాసకులకు ఈ వనరులు ప్రయోజనకరంగా ఉండేలా చూసేందుకు, లేదా మెరుగుదల కోసం సూచనలు తెలియజేయమని విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి దిశగా చురుకైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, 'ప్రారంభించడానికి ఉత్తమ సమయం నిన్న. రెండవ ఉత్తమ సమయం ఇప్పుడే' అని వారు ప్రేరేపిస్తున్నారు.విద్యార్థులకు ఆచరణాత్మక మార్గదర్శనం, మెంటార్ షిప్, క్రమబద్ధమైన కెరీర్ అభివృద్ధి వనరులను అందించడం ద్వారా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను తీర్చిదిద్దడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.'అన్వేషించండి, నేర్చుకోండి, నిర్మించండి, ఎదగండి' అనేది ఈ పరివర్తనాత్మక కార్యక్రమానికి మార్గదర్శక సందేశంగా ఈ వినూత్న కార్యక్రమం నిలుస్తుంది.

